తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రత్నం నారగాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

20 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 157

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna






## అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు..

- కిరాయి రౌడీలతో చెలరేగితే చండాడుతాం
- దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
- కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
- తెలంగాణను అప్పులతో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

వరంగల్,

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో

-మిగతా 3 లో



## చెరువుల రక్షణకు కఠిన చర్యలు

అక్రమాలు కూల్చడమే కాదు...

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

సంగారెడ్డి,తరంగాలు)

అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్దరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ,

-మిగతా 2 లో



## మహారాష్ట్రలో నేడే పోలింగ్

- 288 స్థానాలకు పోటాపోటీ
- అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

ముంబై,తరంగాలు)

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర

-మిగతా 2 లో

## కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?



- లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?
- అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండ
- మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?
- వాళ్ళని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..?
- వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- కాంగ్రెస్ అసమర్థ పాలనతో నిత్యం ఆత్మహత్యలు

తరంగాలు)హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళ్తున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు

-మిగతా 2 లో




## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

- అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు
- హామిల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా
- నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి
- లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన
- ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,తరంగాలు)

కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా

-మిగతా 2 లో




## నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

- నింగిలోకి మోసుకుపోయిన ఫాల్కన్ 9 రాకెట్
- విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో

హైదరాబాద్, తరంగాలు)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రూపొందించిన అత్యంత అధునాతన సమాచార శాటిలైట్ జీశాట్-20 నింగిలోకి దూసుకుపోయింది. స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ జీశాట్-20ను నింగిలోకి మోసుకుపోయింది. అమెరికాలోని ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. సుమారు

-మిగతా 2 లో



## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

- రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత
- క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి
- రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు

తరంగాలు)హైదరాబాద్,

కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు

-మిగతా 2 లో

## గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత

- ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్
- మండలం యూనిట్‌గా డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి
- శాసన మండలి ముందుకు పంచాయతీరాజ్ బిల్లు
- ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



తరంగాలు)అమరావతి,

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలో పంచాయతీరాజ్ బిల్లును ప్రవేశపెట్టారు.. ఆశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.. గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అయితే, డంపింగ్ యార్డ్ సమస్య ప్రధానంగా మారిందన్నారు.. దీని కోసం మండలం యూనిట్‌గా డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేస్తున్నాం అని వివరించారు.. ఇక, 2019-24 మధ్య

-మిగతా 2 లో

RNI. TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

# 24న అఖిలపక్ష సమావేశం

### -25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ తరంగాలు)
పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు నవంబర్ 24 (ఆదివారం)న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ఎక్స్‌లో తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల దృష్ట్యా నవంబర్ 24న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగుస్తాయి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తైన సందర్భంగా సంవిధాన్ సదన్ (రాజ్యాంగ దినోత్సవం)ను సెంట్రల్ హాల్‌లో



లేదా పాత పార్లమెంట్ భవనంలో నిర్వహించనున్నారు. ప్రభుత్వం తన ఎజెండాను ప్రతిపక్షాలకు తెలియజేయడానికి అలాగే పార్లమెంటులో ఏయే పార్టీలు చర్చించాలనుకుంటున్న అంశాలపై చర్చించడానికి సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా ఏర్పాటు చేస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే, పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. అలాగే జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లునూ తీసుకురావడనికి ప్రభుత్వం యోచిస్తోంది. 18వ లోక్‌సభ తొలి వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరిగాయి.

# అణ్వాయుధాల వినియోగానికి పుతిన్ గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, తరంగాలు)
ఉక్రెయిన్, రష్యాల మధ్య మరింత ఉద్రిక్తలు పెంచేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిర్ణయం తీసుకున్నాడు. రష్యాలోని సుదూర లక్ష్యలను కొట్టేలా, సుదూర క్షిపణులను ఉపయోగించుకునేందు జో బైడెన్ ఉక్రెయిన్‌కి అనుమతి ఇచ్చారు. ఈ పరిణామం ఉక్రెయిన్ యుద్ధంలో సంఘర్షణ స్థాయిని పెంచింది. అయితే, ఈ నిర్ణయంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందించాడు. తమపై ఎవరైనా ధాడికి దిగినట్లైతే అణ్వాయుధాలను విస్తృతంగా వాడేందుకు అనుమతి ఇచ్చారు. మంగళవారం దీనికి సంబంధించిన డిక్రీపై పుతిన్ సంతకం చేశారు. రష్యా-ఉక్రెయిన్‌పై దాడి



చేసిన 1000 వ రోజు రష్యా నుంచి ఈ నిర్ణయం వచ్చింది. అంతకుముందు బైడెన్ అడ్మినిస్ట్రేషన్ కీలమైన విధాన మార్పు చేసింది. ఉక్రెయిన్ మొదటిసారిగా రష్యాలోని లక్ష్యాలను ఛేదించడానికి యూఎస్ తయారీ %ూూూజమీ% క్షిపణులను ఉపయోగించడానికి అనుమతించింది. మరో రెండు నెలల్లో డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు తీసుకునే సమయంలో బైడెన్ నుంచి ఈ నిర్ణయం వచ్చింది. మంగళవారం ఉక్రెయిన్‌ని ఓడించాలని రష్యా ప్రతిజ్ఞ చేసింది. ఉక్రెయిన్‌కి పాశ్చాత్య దేశాల మద్దతు తమపై ఎలాంటి ప్రభావం చూపించదని, ఆ దేశంపై సైనిక చర్య కొనసాగుతుందని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ చెప్పారు.

(మొదటి తరువాయి)
అడ్డుకున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.లగచర్లలో అర్థరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు.. పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా..? అని కేటీఆర్ మండిపడ్డారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారు. కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారని కేటీఆర్ తెలిపారు. మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదు.. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరింది. దేశ రాజధానిలో మీ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోంది. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే.. కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్క అని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలి. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు. తన పోస్టుకు ఓ రైతు, ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను జతచేశారు.

# ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్దాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్దాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)
షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు.

# చెరువుల రక్షణకు కఠిన చర్యలు

(మొదటి తరువాయి)
పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

# మహారాష్ట్రలో నేడే పోలింగ్

(మొదటి తరువాయి)
ఉత్కంఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాకరే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య థాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య థాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటకీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

# నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

(మొదటి తరువాయి)
34 నిమిషాల పాటు ప్రయాణించిన తర్వాత ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశ పెట్టారు. కాగా, 4700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని మన రాకెట్‌లు తీసుకెళ్లేందుకు సాధ్యపడలేదు.. దీంతో స్పేస్ ఎక్స్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు అందించనుంది. వాణిజ్య పరంగా ఇస్రో, స్పేస్ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం అని చెప్పాలి. భారత్‌లోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ లాంటి ద్వీపాల్లోనూ ఇంటర్నెట్ సేవలను అందించడమే ఈ ఉపగ్రహం యొక్క ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో దీన్ని తయారు చేసింది. జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా విమానాల్లో వై-ఫై సేవలు మరింత విస్తృతం కాబోతున్నాయి.

# గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత

(మొదటి తరువాయి)
పంచాయతీ భవనాలకు రంగులు వేయడానికి రూ.104.81 కోట్లు ఖర్చు చేశారని దుయ్యబట్టారు పవన్ కల్యాణ్..అయితే, భవనాలకు రంగులపై కౌన్సిల్ లో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.. 49.8 కోట్లు పెయింట్లు, 59.72 కోట్లు రీ పెయింటింగ్ కు వినియోగించారని దుయ్యబట్టారు పవన్ కల్యాణ్.. గ్రామీణ గిరిజన విలక్షణ రంగులు టెర్రాకోట్ లో వేశారు.. 4800 కోట్లు రంగులకేనా..? ఇది గ్రామ సచివాలయాలకు వేసినవే..? అంటూ విమర్శలు గుప్పించారు.. త్వరలోనే డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, నిర్వహణపై ఒక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. పంచాయతీల ద్వారా మోటివేషన్ తీసుకువస్తాం. 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్లు ఆదాయం సమకూరింది. రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు.. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తాం. బ్లీచింగ్ పౌడర్‌కే పంచాయతీల్లో డబ్బులు లేని పరిస్థితి. పంచాయతీకి నిధులు సమకూర్చే సవాల్‌ను స్వీకరించి ముందుకు సాగుతాం అన్నారు.. సర్వీస్ అంటే ఎవరూ రారు.. చెత్తతో సంపద వస్తుంది అంటేనే ముందుకు వస్తారని పేర్కొన్నారు.. అన్ని అనర్థాలకు ఒకే ఐఏయస్ కారణం. ఏ సమీక్ష చేసినా%ౌా% ఆయనే మూల కారణం అంటున్నారు. ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు. ఎవరిని బాధ్యులను చేయాలి, నిధులు ఎలా రికవరీ చేయాలి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు..











(మొదటి తరువాయి)

కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు ఆర్సీ నవంబరు 19(తరంగాలు) :**
మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్, మండల మత్స్య శాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు మొలుగు మల్లేశం, పాశం అనంత రెడ్డి, పరకాల అంజయ్య,రంగ స్వామి, దొంతరబోయిన భాస్కర్, నోముల యాదగిరి, తవిటి అచ్చయ్య, వెల్మెకన్య స్వామి, ఎలగందుల మహేష్, మల్లం రమేష్,బాసాని శంకర్,బూడిది శేఖర్, ఎలిమినేటి మురళి,కొండపల్లి సాంబ, చిత్తర్ల అనిల్, గడ్డం హరీష్, లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లు ఆర్థికంగా,సామాజికంగా ఎదగాలి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో మంగళవారం తెలంగాణ ముదిరాజ్ సమావేశం నిర్వహించారు. ముదిరాజ్ లు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ దొంతరబోయిన కృపా సాగర్ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బత్తెపు రంగనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ తో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సహజ వనరులైనటువంటి చెరువుల పైన ముదిరాజ్ లు ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన తెలిపారు. ముదిరాజ్ లు ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామ ముదిరాజ్ మహాసభ గ్రామ,యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుర్రాల రాములు ముదిరాజ్, ప్రధాన



కార్యదర్శిగా బత్తెపు శ్రీను ముదిరాజ్ మరో 11 మంది సభ్యులతో, అదే విధంగా యువజన కమిటీ అధ్యక్షులుగా నిమ్మల సురేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చెవ్వ శివ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా చెవ్వ మధు ముదిరాజ్ మరో 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈనెల 21న నిర్వహించే తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవికుమార్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్ నిమ్మల శేఖర్, సూరబోయిన దయాకర్,కలువల లింగస్వామి, బొల్లెబోయిన శేఖర్, చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన శంకరయ్య, మారబోయిన పరశు రాములు, చెవ్వ పెద్ద వెంకటేశం,చెవ్వ లక్ష్మయ్య, బొల్లె బోయిన బిక్షం,చెవ్వ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లాలు మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

**-ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించిన భాగం హేమంతరావు,మహమ్మద్ మౌలానా**

**పాలేరు ఆర్సీ,19 నవంబర్ (తరంగాలు):**
ఎన్ని అవాంతరాలు ఎదురైనా సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా లాలు ఎర్రజెండాను వదలకుండా చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు గానే ఉన్నారని ఆయన మృతి ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని,వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు.కూసుమంచి మండల పరిధిలోని గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు జిల్లా లాలు అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి



మృతి చెందారు.పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు మంగళవారం పార్థివ దేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి తో ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,సీపీఐ మండల కార్యదర్శి భూక్యా నరసింహ, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య,సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య,శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య,మండల నాయకులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి,జిల్లా సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ నవంబరు 19 (తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలలో సెయింట్ జోన్స్ విద్యార్థుల ప్రతిభ

**కేసముద్రం , నవంబర్ 19,( తరంగాలు)**



ఈ నెల 8.9.10 తేదీలలో నిర్మల్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలో తృతీయ స్థానంలో దక్కించుకున్న సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థినులు. కె.పవిత్ర. పి.వర్షిణి. ఆర్. రక్షిత.గ్.నందిని లకు. సెయింట్ జాన్స్ హై స్కూల్ ఫాథర్ శ్రావణ్ కుమార్ రెడ్డి బ్రాంజ్ మెడల్ తో వాళ్ళ ప్రతిభను గుర్తించి వారిని సత్కరించి ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఫాథర్ వినయ్ కుమార్.షో రెడ్డి .లాల్ బహదూర్ పి ఈ టి లు వెంకటేశ్వర్లు.రాంజీ పాల్గొన్నారు..

## ఆశ్రమ పాఠశాలల ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

**కేసముద్రం,నవంబర్ 19, (తరంగాలు)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని హనుమకొండలో వారి నివాసంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు పీసీసీ సభ్యులు దస్రు నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మినిమం టైమ్ స్కేలు మరియు ప్రతినెల వేతనాలు చెల్లించాలని నరేందర్ రెడ్డి కి ఉపాధ్యాయులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాలోతు సోమేశ్వర్,రాష్ట్ర కోశాధికారి బాదావత్ శ్రీను,మాజీ రాష్ట్ర అధ్యక్షుడు హరిలాల్ నాయక్,రాష్ట్ర నాయకులు లకావత్ లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతు ఖాతాల్లో జమ చేయాలి

**-సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్**

**పాలేరు ఆర్సీ,నవంబర్19 (తరంగాలు):**
ధాన్యం పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర తో పాటు, బోనస్ ను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రైతు పండించిన సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటా కు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని ప్రకటించింది.అలాగే రైతు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతు ఖాతాలో ధాన్యం డబ్బులను జమ చేస్తానని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ నేటి కూడా రైతులకు డబ్బును 48 గంటల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పోయిన యాసంగి పంటల సమయంలో నీళ్లు లేక మండలంలో రైతుల పంటలు ఎండి తీవ్రమైన నష్టాలనుచవిచూశారని,ఈ వర్షాకాలం పంటల వేసిన కొద్ది రోజులకే అధిక వర్షాలతో వరదలు వచ్చి పంట మొత్తం మునిగిపోయి, పొలాలు మొత్తం ఇసుకమేటలుగా మారాయని గుర్తు చేశారు.మండలంలో ఈ సంవత్సర కాలం మొత్తం రైతులు తీవ్రమైన వంట నష్టం జరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం



ప్రకటించినా సన్న రకం వడ్లకు మద్దతు ధర రూ .2320, బోనస్ రూ .500 కలిపి రూ .2820 లను 48 గంటల్లో రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మండల ఇన్చార్జి బుగ్గవీటి సరళ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే కేటాయించాలని, ఇండ్ల ఎంపిక లో అవకతవకలకు తావులేకుండా చూసుకోవాలని, గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని ఇందిరమ్మ కమిటీలలో సభ్యులుగా ఉన్నారని, అలా కాకుండా ప్రతి గ్రామంలో అఖిలపక్షాన్ని ఏర్పాటుచేసి, ఆ కమిటీల ద్వారానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళకు ప్రతినెల రూ .2500 ఇస్తానని చెప్పి నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని, తక్షణమే ప్రతి మహిళకు రూ. 2500 అందజేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) మల్లెల సన్మతరావు, యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపియం పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి ఆదరించండి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం**



**ఆలేరు ఆర్సీ నవంబరు 19(తరంగాలు) :** నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీకి ప్రజలు ఆర్థిక సహాయ, సహకారాలు అందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రజలను కోరారు.చౌటుప్పల్ పట్టణంలో డిసెంబర్ 15,16,17 తేదీలల్లో సిపిఎం 3వ జిల్లా మహా సభలు నిర్వహింస్తున్నట్టు తెలిపారు. ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల గ్రామంలో మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో మూసీ మురికినీటి సమస్యపై , జిల్లా ప్రజా సమస్యలపైన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు పాదయాత్ర నిర్వహించి పోరాడింది జిల్లాలో ఏకైక పార్టీ సిపిఎం అని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో రెండు రోజులపాటు వంట వార్పులతో నిద్రలు చేసి ప్రభుత్వాన్ని మేల్కొల్పింది సిపిఎం పార్టీ అని గుర్తుచేశారు.మూసి నీటి కాలుష్యాన్ని అరికట్టాలని – ప్రత్యామ్నాయ గోదావరి నీటిని అందించాలని బునాదిగాని కాలువ , భీమలింగం , పిలాయిపల్లి కాలువల సాధన కోసం వాటిని త్వరగా పూర్తిచేయాలని నిరంతరం పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీ అని తెలియజేశారు.దేశ వ్యాప్తంగా బీజేపీ రైతు , కార్మిక వ్యతిరేక చట్టాలపై ,కార్పొరేట్ విధానాలపై పోరాటాలు నిర్వహించడంలో సిపిఎం పార్టీ ముందుండి పోరాడుతుందని తెలియజేశారు. ప్రజలు సిపిఎం ప్రజా ఉద్యమాలకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 15,16,17, తేదీలలో చౌటుప్పల్ లో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా డిసెంబర్ 15 న వేలాదిమందితో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ,బహిరంగ సభ సమీకరణకు, మహాసభలకు , జిల్లా వ్యాప్త ఉద్యమ నిర్వహణకు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలంత సహకరించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తుమ్మల గూడెం యాదయ్య, మద్రిపల్లి మల్లయ్య, బండ వీరయ్య, నార్కట్పల్లి మల్లయ్య, నిమ్మల రామ చంద్రయ్య, అంబోజు చంద్రయ్య, గడ్డం పోచయ్య, మారాబోయినా రాములు, దుడ్డు ఎంకన్న, నిమ్మల రవి, నార్కట్ పల్లి ఉప్పలయ్య, బండ రాధమ్మ, బండ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాకు రక్షణ కల్పించండి

**-చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ల వేడుకోలు**



**పర్వతగిరి,నవంబర్ 19,(తరంగాలు):** అవిశ్వాస తీర్మానం పై నేడు (బుధవారం) జరగబోయే సమావేశానికి వచ్చే విధంగా సహకరించి, మాకు రక్షణ కల్పించాలని చౌటపల్లి పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్లు పోలీసు అధికారులను మీడియా మిత్రులను కోరారు. ఇటీవల చౌటపల్లి సొసైటీ లో భారీ అక్రమాలు జరిగాయని చైర్మన్ వైస్ చైర్మన్ రైతుల దగ్గర నుండి క్రాఫ్ లోన్ ల కోసం డబ్బులు వసూలు చేశారని,పిఏసిఎస్ భవన, గోదాముల నిర్మాణంలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపణ చేస్తు అవిశ్వాస తీర్మానం కోరుతూ ఫిర్యాదు చేశారు.దినిపై స్పందించిన అధికారులు బుధవారం 20వ తేదీన చౌటపల్లి పిఏసిఎస్ లో అందరూ హాజరు కావాలని డైరెక్టర్లకు తెలిపారు.అయితే స్థానిక రాజకీయ నాయకుల పలుకుబడి తో అవిశ్వాస తీర్మానం పెట్టకూడదని ఫోన్లు చేయించి బెదిరిస్తున్నారని అవిశ్వాస తీర్మానాన్ని అడ్డుకుంటామని తమపై దాడి చేస్తామని తెలుపడంతో డైరెక్టర్లు అందరు కలిసి పక్క రాష్ట్రానికి క్యాంపు కువెళ్లి నేడు తిరిగి రానున్నారు.వచ్చాక ఎక్కడ అడ్డుకుంటారని డైరెక్టర్ల పై ఎక్కడ దాడి చేస్తారోనని భయపడుతు స్థానిక ఎస్సై,సీఐ,ఏసీపి,సిపి అధికారులు తమకు ప్రొటెక్షన్ కల్పించి అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు ప్రొటెక్షన్ ఇచ్చి సహకరించాలని కోరిన సందేశాన్ని డైరెక్టర్లు వీడియో సందేశాన్ని పోలీసులకు విలేకరులకు,సోషల్ మీడియాలో పంపించారు.

## నెక్కొండలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

**-రావి మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య**





**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 19(తరంగాలు):** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని ఇందిరా గాంధీ సెంటర్లో భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రావి మొక్క నాటడం జరిగింది.ముందుగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి ప్రాణవాయువు పశు,పక్ష జాతులకు చెట్లే జీవనాధారం. మనం చెట్లను పెంచడం వల్ల చెడుగాలని ఆకర్షించుకొని మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె లాల్ టైలర్ కీర్తి వెంకటేశ్వర్లు,ముంజ జనార్ధన్,పసునూరి ప్రభాకర్, వడ్డూరి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 21 న చెకుముకి మండల స్థాయి టెస్ట్ ను విజయవంతం చేయండి.



**కేసముద్రం, నవంబర్ 19, (తరంగాలు)** జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 న కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో ఉదయం జరిగే మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని మండల శాఖ అధ్యక్షులు చిర్రా యాకాంతం గౌడ్ ఆ సంఘం బాధ్యులతో కలిసి పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7న పాఠశాల లో విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఉన్నత పాఠశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, 7 న నిర్వహించిన టెస్టు లో మెరిట్ సాధించిన విద్యార్థుల్లో 8,9 మరియు 10 వ తరగతుల నుండి ఒక్కొకరి చొప్పున ముగ్గరు టీమ్ గా తయారు చేసి మండల స్థాయి కి పంపించాల్సింది గా కోరారు.విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ను పెంపొందించడం లో జనవిజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని,కావున అన్ని పాఠశాలల యాజమాన్యాలు దీన్ని వినియోగించుకొని విజయవంతం చేయాలని కోరారు.

# ఇందిరాగాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**-మోటకొండూరు మండల కేంద్రములో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు**




**ఆలేరు ఆర్సీ నవంబరు 19(తరంగాలు) :** ఇందిరాగాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వంగపల్లి మహేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథరాజ్ అన్నారు.భారతరత్న మొట్ట మొదటి మహిళా ప్రధాని ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని మోటకొండూర్ మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వంగపల్లి మహేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథరాజ్ ముఖ్య అతిధులుగా హాజరై నివాళులు అర్పించి మాట్లాడుతూ గరీబీ హటావో నినాదాన్నిచ్చి భారతదేశంలో పేదరికన్ని పారద్రోలుతూ 20 సూత్రాలను ప్రవేశపెడుతూ భారత ప్రజలకు గొప్ప సేవలు అందించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. ఇందిరాగాంధీ ఆశయాసాధన దిశగా ఆమె స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని సూచించారు. గత తెరాస భాజపా ప్రభుత్వంలో ప్రథమశ్రేణి సంస్థలలో పని చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన యువత కృషి అభినందనియమని రాబోయే రోజుల్లో వారికే అధిక ప్రాధాన్యమివ్వాలని పార్టీ పెద్దలని కోరారు.ఇందిరా గాంధీ మరణం భారతదేశానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ గౌరవ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, భువనగిరి ఎల్లయ్య, జీవిలికపల్లి రాములు, భూమాండ్ల రవీందర్, జంపాల ఆత్మరాం, యువజన కాంగ్రెస్ నాయకులు జంపాల నాగచందర్, బుగ్గ శ్రీనివాస్, రేగు రమేష్, భూమాండ్ల బంగారి, తదితరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను రైతులు కాల్చవద్దు



**కేసముద్రం, నవంబర్ 19, (తరంగాలు)** కేసముద్రం రైతు వేదిక లో ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా జరిగే రైతు నేస్తం ప్రోగ్రాం లో భాగంగా మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు మరియు కృషి విజ్ఞాన కేంద్రం,మల్యాల శాస్త్రవేత్త,డా.రాంబాబు వ్యవసాయ అధికారులు కేసముద్రం మరియు ఇనుగుర్తి,వ్యవసాయ విస్తరణ అధికారులు,మరియు రైతులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతు నేస్తం ప్రోగ్రాం లో భాగం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కృషి విజ్ఞాన కేంద్రం,పాలెం ప్రధాన శాస్త్రవేత్త టీ.ప్రభాకర్ రెడ్డి,వరి కొయ్య కాలు మరియు పత్తి,మొక్కజొన్న,మూళ్లను భూమి పై కాలబెట్టడం వలన,కలిగే అనర్థాల వలన భూమిలో ఉన్నటువంటి సూక్ష్మ పోషకాలు,వానపాములు,కర్బన శాతం గణనీయంగా తగ్గి,పూర్తిగా పంట దిగుబడులు తగ్గిపోతాయని అధికారులు తెలిపారు.రైతులు,వరి కొయ్యకాలు మంటలో తగలబెట్టకుండా భూమిలోనే కలియదున్ని,నాలుగు నుంచి ఐదు బస్తాల సింగిల్ సూపర్ పాస్పేట్ వేసుకోవడం వలన భూసారం,పెరగడంతో పాటు భూమిలో,కర్బన శాతం మరియు సూక్ష్మ పోషకాలు,వానపాములు,సూక్ష్మజీవుల సాంద్రత పెరిగి భూమి యొక్క,భౌతిక స్థితి మెరుగుపడి,మంచి పంట దిగుబడులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు.అనంతరం మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు,రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలు కోత దశలో ఉన్నందున,వరి కొనుగోలు సెంటర్కు తీసుకువచ్చే ముందు రైతు 17 శాతం లోపు మాయిచ్చర్ వచ్చేటట్టుగా ఆరబెట్టాలని,మట్టి పెల్లలు,చెత్తాచెదారం లేకుండా,తీసుకొచ్చి,సెంటర్ ఇన్చార్జిల ద్వారా రిజిస్టర్లు నమోదు చేసుకుని కొనుగోలు సెంటర్లో,వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా టోకెన్ తీసుకొని,విక్రయించి,ప్రభుత్వం కలిగించే కనీస మద్దతు ధర 2,320 రూపాయలతో పాటు సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ను పొందాలని వారు కోరారు.అనంతరం కె వి కె మల్యాల ఉద్యానవన శాస్త్రవేత్త డా.రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం పసుపు మరియు మిరప మొక్కజొన్న లో వచ్చే పురుగులు తెగుళ్ల నివారణ చర్యల మీద రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం రైతు వేదిక యందు,ప్రతి మంగళవారం ఉదయం 10:00 గంటల నుంచి 11:00 వరకు జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి మండలంలో ఉన్నటువంటి రైతు సోదరులు తప్పకుండా హాజరై,శాస్త్రవేత్తలు సూచించే మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించి,పంట పెట్టుబడులను తగ్గించి మంచి లాభసాటి వ్యవసాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు బి.వెంకన్న,బి. మహేందర్,ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు,పి ఐ సి ఎస్ సి ఓ సీఈవో మల్లారెడ్డి,వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థినిలు ఆయిల్ పెడ్ డిపార్ట్మెంట్ అధికారులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ కార్యక్రమానికి కదిలిన బస్సులు



**కేసముద్రం, నవంబర్ 19, (తరంగాలు)**
హనుమకొండ లో జరిగిన ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ సభకు కేసముద్రం మండలం నుండి తొమ్మిది బస్సులలో సుమారు 450 మంది డిఆర్డిఏ, సెర్ప్ ఉద్యోగులు బయలుదేరారు.ఇట్టి కార్యక్రమానికి వెళ్లే బస్సులను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ, డిప్యూటీ తాసిల్దార్ ఎర్రయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్,ఏపీఏం రాజీర్ మరియు స్వయం సహాయక బృందాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## బంధన్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి

**-ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ,విజిలెన్స్ అండ్ మంటరింగ్ కమిటీ మెంబర్,దళిత రత్న నమిండ్ల చిన్న స్వామి**



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 19(తరంగాలు):**
హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ లో జర్నలిస్టు కృష్ణకు జరిగిన అన్యాయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత రత్న చిన్న స్వామి నమిండ్ల డిమాండ్ చేశారు. జర్నలిస్టు కృష్ణ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న చిన్న స్వామి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. హాస్పిటల్ వైద్యుల నిర్వాకం వల్ల జర్నలిస్టు కృష్ణ ప్రాణాపాయ స్థితికి వెళ్లి నెలలపాటు మంచానికి పరిమితం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది 21 జూలైన చేసిన అపెండిక్స్ ఆపరేషన్ వికటించిన విషయం చెప్పకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే జర్నలిస్టు కృష్ణకు ఆ పరిస్థితి వచ్చిందని అన్నారు. కావున అధికారులు త్వరగా స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని పేర్కొన్నారు.

## దేశ ప్రగతికి ఇందిరాగాంధీ చేసిన కృషి ఎనలేనిది

**టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 19(తరంగాలు):**
దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు,బ్యాంకుల జాతీయకరణ,20 సూత్రాల కార్యక్రమం లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన కృషి ఎనలేనిదని టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు.నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారతరత్న భారత మాజీ ప్రధాని,ఉక్కు మహిళ,స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.మాట్లాడుతూ భారత దేశానికి తొలి మహిళా ప్రధాని గా పనిచేసి, ఉక్కు మహిళ గా పేరు తెచ్చుకొని ప్రపంచంలోనే అత్యుత్తమ పరిపాలన అందించి,గొప్ప రాజనీతిజ్ఞురాలుగా ఇందిరా గాంధీ నిలిచారని అన్నారు. భారత దేశంలో రాజభరణాలను రద్దుచేసి, బ్యాంకులను పేద ప్రజల కోసం జాతీయం చేసినటువంటి గొప్ప వ్యక్తి అని, గరీబీ హఠావో నినాదంతో దేశ ప్రజల పేదరికంను పారదోలిన సాధ్వికురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, లావుడియా తిరుమల నాయక్, చల్లా పాపిరెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, కొత్తకొండ గణేష్, మౌటం కృష్ణంరాజు, తాళ్ల పెల్లి భాస్కర్, పొట్ల పెల్లి వీరస్వామి, ఎండి అఫ్జల్, వనం ఏకాంతం, బానోత్ శ్రీకాంత్ నాయక్, గట్ల వరుణ్, రమేష్, కందిగ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

**-కూసుమంచిలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు**
**-ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి..**



**పాలేరు ఆర్సీ,నవంబర్ 19(తరంగాలు):**
దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. కూసుమంచి మండల కేంద్రంలోని మిని గాంధీభవన్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ దివంగత మాజీ ప్రధాని,ఉక్కుమహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు తన మేథో సంపదతో దేశ ప్రజలను కష్టకాలం నుంచి బయటపడేయడమే కాకుండా దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేశారని, తద్వారా భారతదేశం అభివృద్ధి దిశగా అడుగులేస్తుందన్నారు. ఆమె వేసిన అభివృద్ధి బాటలు నేటికి స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని తెలిపారు. ఎన్నో సంస్కరణలు అమలు చేసి భారతదేశ పురోభివృద్ధికీ బాటలు వేశారని కొనియాడారు.అందుకే ఆమెకు ఉక్కు మహిళా అనే పేరు వచ్చిందని గుర్తు చేశారు. భారతదేశంపై పక్క దేశాలు, అగ్రరాజ్యాలు కన్నేసి కాట్టేయాలని చూసిన తన మేథో సంపదతో తిప్పికొట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం గా పిలుస్తున్నమంటే ఆనాడు ఇందిరమ్మ చేసిన అభివృద్ధి,ప్రజా సంక్షేమ పథకాలే కారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి జుకూరి గోపాల్ రావు, కూసుమంచి మాజీ ఎం.పి.టి.సి మాదాసు ఉపేందర్,మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, పెండ్ర అంజయ్య, సాజీద్ పాషా, అలింగ లింగారెడ్డి,దాసోజు వెంకటేశ్వర్లు, బొల్లికొండ శ్రీను, బానోత్ పీర్యా నాయక్, భారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి,కూసుమంచి గణపేశ్వరాలయం పాలక మండలి చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, చిన్నం సంగయ్య, బెల్లంకొండ వెంకన్న, చాట్ల పరుశు రామ్,గుడుపూడి రాధాకృష్ణ, అలేటి రాంబాబు, గుండా బుచ్చిరెడ్డి, కందుల వెంకన్న, బస్సా మాధవరెడ్డి, తేజావత్ బిక్షం, షేక్ నాగుల్ మీరా, తేజావత్ సైదా నాయక్,తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 19 (తరంగాలు):**
భారత మాజీ ప్రధానమంత్రి, విశిష్ట నాయకురాలు ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ చైర్మన్ రోశయ్య, కౌన్సిలర్లు దుర్గ సత్యం, యం.డి.ఖాదర్, సలీమ్, గోవింద్ రెడ్డి, దుర్గారావు, అశోక్, అంజయ్య, నాగరాజు, వంశీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ జీవితమే దేశం కోసం అంకితం అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన సేవలు అపూర్వమని, ఆర్థిక సామాజిక సమానత్వాన్ని పెంపొందించడంలో ఆమె పాత్ర కీలకమని ప్రశంసించారు. గ్రీన్ రివల్యూషన్, పేదలకు రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలు ఆమె నాయకత్వ దక్షతకు నిదర్శనమని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సభ్యులు పుష్పగుచ్ఛాలు సమర్పించి, దేశ అభివృద్ధికి ఆమె చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు. ఇందిరాగాంధీ జీవితం యువతకు స్ఫూర్తిగా నిలవాలన్నది భార్గవ్ అన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి




**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్19 (తరంగాలు):**
మంగళవారం స్థానిక ఎన్ఎస్పి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ దామరచర్ల గిరిజన గురుకుల పాఠశాల(బాయ్స్) భవన నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఈ పాఠశాల విద్యార్థులు అద్దె భవనంలో చదువుకుంటున్నారు. అక్కడ సరిపడ వసతులు, స్నానగదులు, మరుగుదొడ్లు లేవు. ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యా వాతావరణం లేకపోతున్నది. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుకుంటున్నాం, అని ఆయన చెప్పారు. ధీరావత్ రవినాయక్ సంబంధిత అధికారులు, భవన నిర్మాణ గుత్తేదారులతో చర్చించి, ఈ విద్యా సంవత్సరంలో పనులు పూర్తిచేయాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్, నల్గొండ జిల్లా అధ్యక్షులు అఖిల్ నాయక్, సురేష్ రాజు, మహేష్ నాయక్, కృష్ణ నాయక్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కుల భోజనాలు వద్దు జన భోజనాలు చేద్దాం రండి

**-డిసెంబర్ 1న జరిగే జన భోజనాన్ని జయప్రదం చేయండి**
**-కుల నిర్మూలన చైతన్యంతో సకల జన భోజనాలను కార్యక్రమంలో పాల్గొందాం**
**-సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
డిసెంబర్ 1న ఏస్ ఎఫ్ ఏస్ స్కూలు వెనక గల మలీదు జగన్ మామిడి తోటలో సకల జన భోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పిలుపు నిచ్చాది.మంగళవారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు కాకి భాస్కర్,పార్టీ డివిజన కార్యదర్శి ఝాన్సీలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్తీక మాసంలో కుల సమీకరణాలు ప్రోత్సహించేందుకు కుల భోజనాల సందడి విపరీతంగా పెరిగిందని,పనిలో పాటలో సకల ఉత్పత్తిలో కలిసిమెలిసి ఉన్న ప్రజలు కార్తీక మాసంలో కులాల వారీగా భోజనాలు కార్యక్రమాలు చేయటం కులాన్ని మతాన్ని కూలిపోకుండా కాపాడటంలో భాగంగానే కొందరు ఇటువంటి భావాజాలని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ సాంస్కృతి లో భాగంగా మానవత్వం పరిమళించే మంచి మనసులతో కుల భోజనాలను వ్యతిరేకిస్తూ జన భోజనాలు చేద్దాం రండి అనే నినాదంతో సకల జన భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.వాన భోజనాల పేరిట జరిగే కులభోజనాలను బహిష్కరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.కుల పునాదుల మీద ఒక నీతిని గాని జాతిని కానీ నిర్మించలేమని అంబేద్కర్ అన్న మాటలను వారు గుర్తు చేశారు.ఆధిపత్య కులాల సమీకరణ అన్ని రంగాల్లో వాళ్ళ ఆధిపత్యాన్ని కొనసాగించటం కోసం జరుగుతుందని,ఉత్పత్తి కులాల సమీకరణ అగ్రకుల అధిపత్యాలను వ్యతిరేకించే స్ఫూర్తి లేకుండా జరుగుతున్నాయని వారి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. బుద్ధి జీవులుగా మనుషులుగా ప్రజాస్వామిక వాదులుగా కుల భోజనాల్ని వ్యతిరేకిస్తూ,కుల నిర్మూలన చైతన్యం తో జన భోజనాల కార్యక్రమాల విస్తృతంగా పాల్గొనాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు. జన భోజనాల కార్యక్రమానికి అన్ని రకాలుగా సహకరించి భాగస్వామ్యం కావాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ విలేకరుల సమావేశంలో నాయకులు సిహెచ్ శిరోమణి, కొల్లేటి నాగేశ్వరరావు,కే శ్రీనివాస్, మంగతాయి, శోభ, లక్ష్మణ్, తేజ నాయక్,రాకేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి కి బిజెపి వినతి పత్రం



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19 (తరంగాలు):** మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అక్రమ వలసవాదులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మిర్యాలగూడ శాఖ నేడు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు కు వినతి పత్రం సమర్పించింది. వివరాల ప్రకారం, మిర్యాలగూడలో బాంగ్లాదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ కొలకత్తా వంటి వివిధ రాష్ట్రాల నుండి రోహింగ్యాంగులు అక్రమంగా వలస వచ్చి నివసిస్తున్నారు. ఈ వారు ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలు లేకుండా స్థానికులుగా పేరుపెట్టి మొగ్గం పనులు, మహిళలను మోసం చేయడములో పాల్గొంటున్నారు. ఇటీవల హైదరాబాద్ లో లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలను మోసం చేసే సంఘటనలు వెలుగుచూడటం, అలాగే చీరలకు ఎంబ్రాయిడ్ పేరుతో పట్టణ ప్రజలను మోసం చేసే ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో, అక్రమ వలసవాదులపై నిఘా ఏర్పాటు చేసి, వారి ఆధార్ కార్డులను పరిశీలించి, ఆధారాలు లేకుండా ఉంటే వారిని అదుపులోకి తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు వనం మదన్ మోహన్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి సైదులు, పట్టణ అధ్యక్షులు బొట్టు సోములు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు యదగిరి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ నాయక్, చిలుకూరి శ్యామ్, దుండిగాల కృష్ణ, పగడాలా యాదగిరి, నాగరాజు, రమేష్, కొండల్ బీజేవైఎం నాయకులు నేరెళ్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు. ర్యక్రమం మిర్యాలగూడ పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కీలకమైనది.

## చెత్తా, దుర్వాసనతో బైపాస్ రోడ్

# ప్రజలకు జంట సమస్యలు





**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19 (తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలోని తండా బైపాస్ రోడ్ వై జంక్షన్ నుండి ఈదులగూడెం బైపాస్ చౌరస్తా వరకు, అలాగే ఖమ్మం బాదలాపురం బంధం వరకు రోడ్డు పక్కన చెత్తాచెదారంతో కలుషిత వాతావరణం ఏర్పడుతోంది. ముఖ్యంగా చికెన్ షాపుల నుంచి వెలువడుతున్న కోళ్ల వేస్టేజ్‌లు, పాడైపోయిన పండ్లు, ఇతర చెత్తను రోడ్డు పక్కన పడేయడం వల్ల తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. సామాజిక సేవకుడు మారం శ్రీనివాస్ ఈ సమస్యను మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్ దృష్టికి తీసుకువెళుతూ, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ, ఈ పరిస్థితుల వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పెద్దలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.


**ముఖ్య సమస్యలు:**

1. దుర్వాసనతో బాధలు: చెత్తను కాల్చడం వల్ల వచ్చిన పొగ, దుర్వాసన వాతావరణాన్ని కలుషితం చేస్తోంది.
2. దోమల ఉత్పత్తి: చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది.
3. ఆరోగ్యపరమైన సమస్యలు: వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.

మారం శ్రీనివాస్ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తూ, చెత్త సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీ తక్షణ చర్యలు తీసుకుని, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి, అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మున్సిపాలిటీపై ఉందని స్థానికులు చెబుతున్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి

**-బీసీ డెడికేటెడ్ కమిషన్ కలిసిన బీసీ నేత లింగంగౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 19(తరంగాలు):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావును కలిసి వినతపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని 55 శాతం పైగా ఉన్న బీసీలకు అత్తెసరు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా బీసీల జనాభా తగ్గట్టు రిజర్వేషన్లు పెంచాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో కరుణాకర్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**-ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**రఘునాథపల్లి,నవంబర్19,(తరంగాలు)** రఘునాథపల్లి మండల కేంద్రంలో ఇందిరాగాంధీ 108 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ భాష్మియా,జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య, పేర్ని రవి, చింతకింది శ్రీహరి,రంగు రాజు,గాదె మహేందర్, కదారి రవి, బిర్రు మధు,యువజన నాయకులు శ్రావణ్, శివప్రసాద్,అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం కోసం కృషి

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 19(తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవన్‌లో మంగళవారం భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇందిరా గాంధీ జీవితచరిత్ర రాజకీయాల్లో రాణించాలనుకునే మహిళలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆమె కుటుంబం దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకులను అందించింది. ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాంగ్ పార్కింగ్ లోఉన్న ట్రాలీ ఆటో ఢీకొని..

# ద్విచక్ర వాహనదారుడు మృతి..!






**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19 (తరంగాలు):** అద్దంకి - నార్కట్ పల్లి రహదారిపై రాంగ్‌ల పార్కింగ్ లో ఆటో ట్రాలీని నిలపడంతో ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటనమిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్సై లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం. కృష్ణాజిల్లా నందివాడమండలం అరపిరాల గ్రామానికి చెందినగోగులముడి తంబి (40) వైట్ పిఎస్ లో వెల్డింగ్‌పని చేస్తున్నాడు. హోండా యాక్టివా పై సోమవారం ఉదయం వాడపల్లి నుంచిమిర్యాలగూడ వస్తుండగా గూడూరు సమీపంలోఆటో ట్రాలీ రాంగ్ పార్కింగ్ లో నిలిపి ఉంది. స్కూటీ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. కాగారాత్రి 7 గంటలకు మృతి చెందాడు. మృతుడికిఒక కుమార్తె ఉన్నది. మృతుడి భార్య ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నది. అతని భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్)లో క్వాలిఫై అయిన కూటికంటి మధు

**-సెట్ లో అర్హత సాధించడం తో డిగ్రీ, పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమింపబడవచ్చు**



**కేసముద్రం,నవంబర్ 19, (తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం సెప్టెంబర్ లో నిర్వహించి,నిన్న విడుదల చేసిన సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్) కెమిస్ట్రీ సబ్జెక్ట్ లో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కూటికంటి మధు అర్హత సాధించారు. కెమిస్ట్రీ విభాగం పరీక్ష లో 2727 అభ్యర్థులు నమోదు చేసుకోగా 2211 మంది ఉత్తీర్ణత అవ్వగా అందులోనుండి 5.88 శాతం తో చివరగా రాష్ట్ర వ్యాప్తంగా 130 మందిని మాత్రమే అర్హులయ్యారు. కాగా ఈ అర్హత పరీక్ష రాయాలంటే పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయి ఉండాలి. ఈ పరీక్ష లో అర్హత సాధిస్తే డిగ్రీ, పీజీ కళాశాల లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేయుటకు అర్హులవుతారు.

# కలెక్టర్ ను కలిసిన రెడ్ క్రాస్ జిల్లా కమిటీ



**ఆలేరు ఆర్సీ నవంబరు 19(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ హనుమంతరావును, అదనపు కలెక్టర్ వీరారెడ్డిని మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ కార్యవర్గం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను కలెక్టర్కు వివరించారు. జిల్లా కేంద్రంలో భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ ను అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి ,రాష్ట్ర యం సి మెంబర్ రావుల మహేందర్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డైరెక్టర్లు డాక్టర్ శేక్ హామీద్ పాశ, జంపాల అంజయ్య, రామ్బాయమ్మ, ఎస్ ఎన్ చారి, తదితరులు ఉన్నారు.

## యాదగిరిగుట్ట పట్టణం నల్లచెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ నవంబరు 19(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి వద్ద సొంత నిధులతో డిపిని ఏర్పాటు చేయడం ద్వారా యాదగిరిగుట్ట మండలం నల్లచెరువు,తోపుగాని చెరువు, గండి చెరువులు నిండి అలుగు పారుతుండడంతో నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు పట్టణంలో పెద్దమోరి పూర్తి స్థాయిలో మురికిగా ఉండటం ఇప్పుడు వచ్చిన ఈ నీటితో పెద్ద మోరిలో ఉన్న మురికి పూర్తిగా కొట్టుకపోవడంతో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి దోమలు లేని ప్రదేశంగా మారింది. ఈ మేరకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టణంలోని పలు కాలనీల వద్ద డ్రైనేజీని పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,అధికారులు, యాదగిరిగుట్ట,పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సర్వం సిద్ధం..

**-ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్**





**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19(తరంగాలు):** 20-11-2024 బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు ప్రారంభించనున్న అయ్యప్ప మాలధారణ స్వాముల మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- బి ఎల్ ఆర్ స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం కార్యక్రమ నిర్వాహకులతో కలసి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ స్వాములు అందరూ కలిసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గుడిపాటి నవీన్ బ్రదర్స్, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్ ప్రతినిధి,నవంబర్19(తరంగాలు):** నగర పర్యటనలో భాగంగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడానికి మంగళవారం హనుమకొండ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హయగ్రీవ చారి గ్రౌండ్ లోని హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

# చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఎన్ఆర్ఐ యాదగిరి ఔదార్యం

**-ఉప్పరపల్లి ప్రభుత్వ బడిలో చదివి అమెరికాలో ఉన్నత హోదాలో ఉన్న యాదగిరిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి:**

**హెచ్ఎం తేజావత్ జయ**



**చెన్నారావుపేట,నవంబర్ 19(తరంగాలు):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అమెరికాలోని ఫైజర్ కంపెనీలో గత 24 సంవత్సరాలుగా ఉన్నత ఉద్యోగంలో స్థిరపడిన అందె యాదగిరి తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలోప్రతి సంవత్సరం 10 వేల రూపాయలను క్రీడోత్సవాలు ,ఇతర మౌళిక అవసరాలకు ఇవ్వనున్నట్లు యాదగిరి ప్రకటించారు.అనంతరం హెచ్ ఎం తేజావత్ జయ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులు సమాజం కలిసి పనిచేయాలని,పాఠశాల పురోభివృద్ధిలో దాతల సహకారం అవసరమని, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు గతంలో 20వేల రూపాయల విరాళాలను అందె యాదగిరి ఇచ్చారని, ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు ఇస్తానని ప్రకటించడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా దాత యాదగిరి, వారి తండ్రి అందె లక్ష్మయ్యను హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి గతంలో కూడా పలువురు దాతలు వేలాది రూపాయల విరాళం ఇచ్చారని, వారి ఆశయాలకు తగినట్లుగా ఉప్పరపల్లి విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడానికి ఉపాధ్యాయులంతా కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ బడిలో చదివి అమెరికాలో ఉత్కృత్తమ కంపెనీలో ఉన్నత హోదాలో ఉన్న అందె యాదగిరిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని




హెచ్ఎం జయ కోరారు.రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్, అబ్దుల్ కలాం ఫౌండేషన్ తదితర సేవా సంస్థలు పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని వారికి హెచ్ ఎం కృతజ్ఞతలు తెలిపారు. దాత అందె యాదగిరి మాట్లాడుతూ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి, ప్రస్తుతం 24 సంవత్సరాలుగా అమెరికాలోని ఫైజర్ కంపెనీలో పనిచేస్తున్నానని, ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని, చదువుకున్న పాఠశాలలోని విద్యార్థుల కొరకు తనవంతుగా చిరు సహకారం అందిస్తున్నానని తెలిపారు.పాఠశాలకు తగిన మౌలిక వసతులను సమకూరు స్తామన్నారు. ఇటీవల టీచర్ ఉద్యోగాలకు ఉప్పరపల్లి గ్రామం నుండి 8 మంది ఎంపిక కావడం స్ఫూర్తిదాయకమన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కన్న ఊరుకు, చదివిన పాఠశాలకు పేరు తేవాలని కోరారు. తను కడు పేదరికం నుండి ఏ విధంగా ఎదిగింది విద్యార్థులకు వివరించారు.బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షనీయమని, మండలంలోని ఉత్తమ పాఠశాలగా అన్ని రంగాలలో విద్యార్థులను అత్యుత్తములుగా తీర్చిదిద్దుతున్న హెచ్ఎం ను, ఉపాధ్యాయులను అభినందించారు. బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు పిన్నింటి బాలాజీ రావు,చింతకింది ఇందిర, ఇతర సభ్యుల సహకారంతో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాలిటెక్నిక్ మెటీరియల్ సమకూర్చామని, పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశామని దేవేందర్ తెలిపారు. బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కొరకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్,కె. సంతోష్ కుమార్ ,పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె. మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలే కాంగ్రెస్ కు రక్ష

**-రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలే కాంగ్రెస్ కార్యకర్తలకు రక్ష అని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.భారత మాజీ ప్రధాని,స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.మంగళవారం పట్టణ పరిధిలోని అయ్యప్పనగర్ లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ చిత్రపటానికి కొత్వాల తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. ఆమె ఆశయాల కనుగుణంగానే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పేరు మీద మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరా మహిళా శక్తి వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరాగాంధీ ఆశయాలకనుగుణంగా జీవించాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, వై.వెంకటేశ్వర్లు, ఎస్.కె.చాంద్ పాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, ఎస్.కె.బాషా, చెన్నూరి రాము, కోలేటి అలివేలు, నూనావత్ దేవా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ జీవితం దేశ మహిళలకు ఆదర్శం...

**-టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 19(తరంగాలు):** సాధారణ మహిళ, అసాధారణ వ్యక్తిగా ఎదిగిన తీరుకు నిదర్శనమే ఇందిరా గాంధీ అని ఆమె జీవితం దేశ మహిళలకు ఆదర్శంగా నిలిచిందని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దేశ ప్రథమ మహిళ ప్రధానిగా ఆమె సాగించిన రాజకీయ ప్రస్థానం ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. నాలుగు పర్యాయాలు ప్రధానిగా ఇందిరా గాంధీ తన పాలన కాలంలో తీసుకున్న నిర్ణయాలు మన దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాయని అన్నారు.నాటి ప్రతిపక్ష నేత వాజ్ పేయ్ ఇందిరాగాంధీని దుర్గామాతగా కీర్తించడం ఆమె శౌర్య, పరాక్రమాలకు ప్రతీక అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కలల ఆశయ సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకట రమేష్ గౌడ్ కొనియాడారు.

**కాంగ్రెస్ ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ** సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్లో జరిగిన కాంగ్రెస్ ప్రజా పాలన- ప్రజా విజయోత్సవ సభకు లక్షలాదిగా విచ్చేసి సభను విజయవంతం చేసిన మహిళా సోదరీమణులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు ,అనధికారులకు పేరుపేరునా వెంకట రమేష్ గౌడ్ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలి

-కార్మిక హక్కులను కాపాడాలి
-సిఐటియు ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ముందు నిరసన



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19(తరంగాలు):** ఆర్టిసి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆర్టీసీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని సంఘం గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టిసి డిపో ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీలో తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ పరిపాలన కార్మికుల ప్రజాస్వామ్యపు హక్కులను కాల రాశారని కార్మికుల న్యాయమైన ఉద్యమంపై ఉక్కు పాదం మోపారని విమర్శించారు .అయితే నిరంకుశ కెసిఆర్ పాలన అంతమై కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల హక్కులు కాపాడబడతాయని అనుకునప్పటికిని గత టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నారని విమర్శించారు .నిరంకుశ పాలనాతో నియంతలా వ్యవహారించే పాలకుడైనా ఎవ్వరైనా ఓటమి నీ మూటకట్టుకోనీ తిరుగడమేనన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్నా ప్రజా పాలన విజయోత్సవ సభలకు అర్థం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల పని భారాన్ని తగ్గించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలి, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి, బస్సుల సంఖ్యను పెంచాలని,పి ఎఫ్, ఎస్బర్బీస్, ఎస్ బి ట్రస్ట్ లకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యనారాయణ రావు, దైద దేవయ్య, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు తాళ్లపల్లి వినయ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి పగిళ్ళ కృష్ణయ్య, కార్యదర్శి రాములు, వెంకన్న, బెంకటేశ్వర్లు, విజయలక్ష్మి కోడిరెక్క మల్లయ్య, బొంగరాల వెంకటయ్య, జెన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో గీతాంజలి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**నర్సంపేట్ ఆర్సి,నవంబర్19(తరంగాలు ):** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణ,బాలల - హక్కులు అనే అంశం పైన మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యాసరచన పోటీలో ఎస్కే. ఫాతిమా 9వ తరగతి మరియు డ్రాయింగ్ పోటీలో బి. ఈశ్వర్ నాయక్ 8వ తరగతి ప్రథమ బహుమతులు అందుకున్నారని తెలిపారు. విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

-నల్లగొండ డి.ఎస్.పి కె శివరాం రెడ్డి



**నల్గొండ ఆర్సీ,నవంబర్19(తరంగాలు):** ప్రోహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం ర్యాగింగ్ కి పాల్పడితే చర్యలు తప్పవని నల్లగొండ డీఎస్పీ కె శివరాం రెడ్డిఅన్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం ఏడు గంటల సమయంలో నల్గొండ మెడికల్ కాలేజ్ హాస్టల్ లో సీనియర్లు, జూనియర్లను ర్యాగింగ్ చేస్తూ, భౌతిక దాడికి పాల్పడినారని మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బిఎన్ఎస్ సెక్షన్స్ తో పాటు ర్యాగింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది. ఇట్టి దాడి కి పాల్పడిన వారిని విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయి అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, మెడికల్ కాలేజీలో యాంటీ రాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**-కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు పోలీసువారి విజ్ఞప్తి.**

మీరు చదువుకునే కాలేజీలలో హాస్టల్లో ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే పోలీసువారికి గాని, డయల్ 100 కి గాని తెలియజేయాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ర్యాగింగ్ భూతాన్ని సమిష్టిగా ప్రతి ఒక్కరు విద్యార్థిని విద్యార్థులు, లెక్చరర్స్ మరియు పోలీసులతో కలిసి పారదోలాలని ఆకాంక్షించారు.

# నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి







**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 19(తరంగాలు):** రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రి కి పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం ములుగు రోడ్డు లోని ఇండస్ట్రీయల్ ఏరియాలో నూతనంగా నెలకొల్పబడిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ భవనం నుండి అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ నూతన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తొలి డి.ఎస్పీ బాధ్యతలు చేపట్టిన సైదులుని నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు ఎస్పీ సాయి చైతన్య అభినందించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ప్రధాన లక్ష్యమని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వరంగల్ లో నూతనంగా నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని. ముఖ్యముగా వరంగల్, ఖమ్మం కమిషనరేట్ పరిధితో పాటు ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను నియంత్రణ చేయడంతో పాటు విద్యార్థులకు బాల్యం నుండి మత్తు పదార్థాలపై కల్పించడంటో పాటు, డ్రగ్స్ వినియోగం, అమ్మకాలు పాల్పడటం ద్వారా జరిగే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగహన కల్పించడం జరుగుతుందని.. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ లో ఒక డి. ఎస్పీ, ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లు, ముగ్గురు ఎస్.ఐలు, నాలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఏడుగురు కానిస్టేబుళు ళ పనిచేస్తారని, ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని నార్కోటిక్స్ డైరెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమం ఇన్స్ స్పెక్టరు రవిందర్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ- సజీవ సంతకం

**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 19 (తరంగాలు)**





ప్రజాకవి కాళోజీ. ఈ పేరు ఒక వందసంవత్సరాల చరిత్ర తోవలో నడిచిన తనదైన ముద్ర. నడిచి వచ్చిన దారిలో ఆవేదన కలిగినా ఆనందం కలిగినా కంటినుంచి జలజల కన్నీరై ప్రవహించిన ఒకసీదాసాదా వ్యక్తి యాదికి వస్తడు. పౌరునికి సంబంధించిన ఏ సమస్యకైనా స్పందించి సగటు మనిషితరఫున నిలబడి నేనున్నానని ధైర్యం చెప్పిన ఒక ఆత్మవిశ్వాసం ఒక ఆత్మగౌరవం యాదికివస్తది. హనుమకొండలో తప్పనిసరిగా చూడవలసిన వేయిస్తంభాలగుడి ఎట్లనో తప్పనిసరిగా కలవవలసిన వ్యక్తి గా కాళోజీ యాదికివస్తడు. ఏఆలోచనాధోరణికి చెందినమనిషైనా గౌరవించిన అరుదైన వ్యక్తి కాళోజీ. అచ్చమైన మనిషికి నిర్వచనం కాళోజీ. ఒక్క వరంగల్ కే కాదుతెలంగాణలో తెలుగు జాతిలో ఆయన లేని సామాజిక సాహిత్య చారిత్రక ఉద్యమాలేవే లేవంటే ఆశ్చర్యం లేదు. 1914 సెప్టెంబరు 9వతేదీన పుట్టి 2002నవంబరు 13 న తుది శ్వాస వరకూ ప్రజలగొడవనే తనగొడవగా, పుటుక చావుమాత్రమే తనదై బతుకంతా దేశానిదిగాబతికిన సంపూర్ణ మానవుడు మానవీయతకు నిలువెత్తు సంతకం కాళోజీ. ఎక్కడ అన్యాయంజరిగి తేఅక్కడ తానున్నానని భరోసా ఇచ్చిన వ్యక్తి కాళోజీ. అన్యాయాన్ని ఎదిరిస్తేతన గొడవకు సంతృప్తి అని అన్యాయం అంతరిస్తే తన గొడవకూ ముక్తి ప్రాప్తి అని అన్యాయాన్నె దిరించినవాడెవడైనా తనకారాధ్యుడని చాటినవాడూకాళోజీ.. ఆయన జీవించిన కాలంలోనే ఆయన అనుమతితో ఏర్పడ్డ కాళోజీ ఫౌండేషన్ సంస్థ కాళోజీస్మృతిచిహ్నంగాఒక భవనం నిర్మించాలనే కోరికతో ఎక్కని మెట్టు లేదు కలవని అధికారప్రతినిధిలేడు. అదికార్యరూపందాల్చినట్టే కనిపించినా దాదాపు ఇరవైఏండ్లు సాగుతూ సాగుతూ పోయింది. చివరకు ఎట్లా అయితేనేం ఇప్పుడు కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సాకారమైనందుకు కాళోజీ ఫౌండేషన్ ఆనంద పడుతున్నది. వరంగల్ లో మంచి ఆడిటోరియం లేని కొరత కాళోజీ కళాక్షేత్రంఏర్పడటంతోతీరిపోతున్నది. హైదరాబాద్ రవీంద్ర భారతిని మించేలా 1200 మంది కూర్చొనగలిగిన ఆడిటోరియం తయారై 19/11/ 2024 న మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించ బడుతున్న సందర్భంలో వరంగల్ ప్రజలందరూ ముఖ్యంగా సాహితీ అభిమానులకు సంతోషకరమైన రోజుగా మిగిలి పోనున్నది. కారణాలేవైనా పది సంవత్సరాలుగా నత్త నడక నడిచిన నిర్మాణం కొత్త ప్రభుత్వం ఏర్పడినాక పది నెలలలోనే దర్శనీయక్షేత్రంగా రూపుదిద్దుకున్నది. వరంగల్లు వాసుల చిరకాల స్వప్నం సాకారం అవుతున్నది. కాళోజి ఫౌండేషన్ తో పాటుగా సమస్త సాహితీ జగత్తు కాళోజి కళాక్షేత్రం ప్రజలకు అంకితం అవుతున్నందుకు ఆనందంగా ఉందితెలంగాణ భాషను యాసను తన శ్వాసగా భావించిన కాళోజీ మనకు బడి పలుకుల భాష కాదు పలుకు బడుల భాష కావాలె అన్నడు. 1969 ల తెలంగాణ తొలి ఉద్యమంలో ఆయన పాదం మోపని పల్లె లేదంటే అతిశయోక్తికాదు. ఆయన తెలంగాణ ఏర్పాటును మనసారా కాంక్షించిండు. అంతే స్ఫూర్తితో తెలంగాణ రచయితల మొదటి రాష్ట్ర మహాసభ వరంగల్లో కీలకోపన్యాసం చేసి భావజాల వ్యాప్తికి ఒక ప్రేరణగా నిలిచాడు. మూడుకోట్ల మేటి ప్రజల గొంతొక్కటి కోర్కొక్కటి తెలంగాణ వెలసి నిలుస్తుంది భారతాన అని భరోసా ఇచ్చిన కాళోజీ తెలంగాణా సాకారం కావటం చూడలేక పోవటం విషాదమే ఐనా.. ఆయన ద్వారా కండ్లు పొందిన మహనీయుడు ఎవరో చూసి ఉంటారు .అది ఒక సంతోషకరమైన విషయం. ఇప్పటికైనా పూర్తి కాబడిన కాళోజి కళాక్షేత్రం వరంగల్ లో ఖచ్చితంగా దర్శనీయ స్థలం.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా హనుమకొండలో కాళోజి కళాక్షేత్రం ప్రారంభం





**-ప్రజా కవి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి**
**-4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభం**
**-ఆర్ట్ గ్యాలరీ సందర్శన**
**-కాళోజి పై నిర్మించిన లగు చిత్రాన్ని విక్షించిన ముఖ్యమంత్రి**

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 19 (తరంగాలు)**
అద్భుతం ఆవిష్కృతమైంది కలలు కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లి శిఖలో మరో మణిహారం తొడిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ప్రజలు కళాకారులు కళాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాళోజి కళాక్షేత్రం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు.ముఖ్యమంత్రి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి హనుమకొండ కూడా గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా కాళోజి కళాక్షేత్రానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో కలిసి ముందుగా ప్రముఖ కవి కాళోజి నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపణలు ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. అనంతరం కలాక్షేత్ర భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అక్కడ నుండి నేరుగా కాళోజీ కళాక్షేత్ర భవన క్రింది అంతస్తు లో కాలోజి నారాయణరావు వ్యక్తిగత జీవితంలోని ప్రత్యేక క్షణాలను ప్రతిబింబించే ఫోటోలు, పురస్కారాలు, వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు.ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ని ముఖ్యమంత్రి సందర్శించారు.ఈ సందర్భంగా కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వీఆర్ విద్యార్థి,పొట్లపల్లి శ్రీనివాస్ రావులు ముఖ్యమంత్రికి కాళోజి జీవితం అక్కడి వస్తువుల గురించి వివరించగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు.అనంతరం ఆడిటోరియం లో కాళోజి జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజి ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి విక్షించారు.ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపషయ్య నవీన్ ట్రస్ట్ సభ్యులు



ముఖ్యమంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఆడిటోరియం బయట ఇందిరా ఫెలో షిప్ సభ్యులు,స్థానికి పార్టీ ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రి కలిశారు.అక్కడ నుండి నేరుగు ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బయలుదేరారు.

**-అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపన వివరాలు**
కాళోజి కళాక్షేత్రం ప్రారంభం - 90 కోట్లు,అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన - 4170 కోట్లు,నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం - 12 లక్షలు,నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రారంభం - 8.30 కోట్లు,వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన - 3 కోట్లు,పాలిటెక్నిక్ కళాశాల శంఖుస్థాపన - 28 కోట్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఆర్ & ఆర్ లేఔట్,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు శంఖుస్థాపన - 863 ప్లాట్లు,5 లక్షల ఏ 43.15 కోట్లు,ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం శంఖుస్థాపన - 160.3 కోట్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ టౌన్షిప్ ఆవరణలో పిహెచ్సి , ప్రైమరీ స్కూల్, పశు వైద్యశాల శంకుస్థాపన - 13 కోట్లు వరంగల్ పట్టణం రహదారుల అభివృద్ధి శంకుస్థాపన - 49.50 కోట్లు,పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ - 65.0 కోట్లు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో మౌలిక సాధుపాయల కల్పనకు శంకుస్థాపన -11.6 కోట్లు,వరంగల్ ఎల్ బి నగర్ లో ఉర్దు భవనం శంకుస్థాపన -1.50 కోట్లు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర పంచాయతీరాజ్,గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),రాష్ట్ర



పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె. కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్,డాక్టర్ కావ్య,ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్,బస్వరాజు సారయ్య,గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కడియం శ్రీహరి,రేవురి ప్రకాష్ రెడ్డి,కె ఆర్ నాగరాజు,యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు,ఎంఏ యుడి ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానా కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య,కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, లు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎన్ ఐ టి ని సందర్శించిన మోషన్ కాలేజీ విద్యార్థులు

**-విద్యార్థులు ఆలోచన శక్తిని పెంచడానికి క్షేత్ర సందర్శన**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మోషన్ కాలేజ్ చైర్మన్**




**హన్మకొండ ప్రతినిధి (తరంగాలు )**
విద్యార్థులలో ఆలోచన శక్తి పోటీ తత్వాన్ని పెంచేందుకై మోషన్ కాలేజీ విద్యార్థులు ఈ రోజు దేశంలోనే ప్రతిష్టాత్మకమైన వరంగల్ ఎన్ఐటి సందర్శించడం జరిగిందని మోషన్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. భారత దేశంలో పేరుందిన ఐఐటి ఎన్ఐటీలలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంటుందని అన్నారు. దేశంలో 23 ఐఐటీలు, 31 ఎన్ఐటీలు కలవు అని వీటిలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు భారతదేశంలో గానీ, ప్రపంచవ్యాప్తంగా గాని పెద్ద కంపెనీ లలో ఎక్కువ మొత్తం ప్యాకేజీలతో జాబ్ లు వస్తున్నవి అని తెలిపారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులలో సృజనాత్మకత, పోటీతత్వం ఆలోచన శక్తి పెంపొందుకై వరంగల్ ఎన్ఐటి కి విద్యార్థులు తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్,కోటా అధ్యాపకులు అనూజ్ కపూర్, సాహిల్ కత్యాల్,సురేందర్, రామన్,అవినీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వైరా ఏసిపి ఏఆర్.రెహమాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
మధిర ,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా ఏసీపీ ఏఆర్.రెహమాన్ పరిశీలించారు. సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర మండలం ఇల్లూరు గ్రామంలో పి పి సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా ఏసీపీ ఏఆర్.రెహమాన్ ఆకస్మికంగా సందర్శించారు.అదేవిధంగా దాన్యం ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పి పి సి లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్సై.సంధ్య పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్దే తుమ్మల ధ్యేయం

**-మేయర్ నీరజ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నగర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు.ప్రజా సమస్యలన్నింటిని ప్రజా సర్కార్ పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వ్రరావు సూచనల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. 30,31,32.33,34,35,36,4648 డివిజన్లో కళ్యాణ్ లక్ష్మి చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మేయర్ నీరజ పంపిణీ చేశారు. తుమ్మల హైదరాబాదులో పని ఒత్తిడి కారణంగా రాలేకపోయారని,అందుకే చెక్కులను ఆలస్యం చేయకుండా సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తమకు సూచించారని మేయర్ నీరజ వివరించారు.డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మరియు కాంగ్రెస్ ప్రముఖులు కల్వకుంట గోపాల్ బాణాల లక్ష్మణ్ దేవత శంకర్ నాయక్ నున్న మాధవరావు బెడదమ్ సత్యనారాయణ,బొమ్మ ఉదయ్ అరేపల్లి శివ,వాసంశెట్టి భరత్,కరణం ప్రసాద్, హుస్సేన్,మంగ,ఉపేందర్ లక్కీ స్వామి,రమేష్ గౌడ్,సూర్య ఆంజనేయులు తోళ్ల రాకేష్ చంద్ర శ్రీశైలం ముద్దు కృష్ణ అప్పల రవి టి.రాంబాబు,సాదే శంకర్ తురక వీరభద్రమ్‌పిడుగు మల్లికార్జున్ పిడుగు ఉపేందర్ నల్లపు శ్రీనివాసరావు జిట్టబోయిన వీరభద్రం అంకతి రమేష్ ఎస్.కె నవాబ్ బి సైదులు,బాలిన్ శ్రీనివాస్,బొమ్మ శీను,పండు స్వామి, గూడెపు నాగరాజు,తుపాకుల నాగేశ్వరావు,ఎస్.కె రజ్జి,శ్రీదేవి కాటం,కొమరయ్య,దేవర వెంకన్న, గుడిపల్లి కిషన్,తుపాకుల మధు, ఏమ్మ రామ కృష్ణ,రేగురవిందర్, గోనెల రవి, శంకర్, బోజెడ్, సత్యనారాయణ,సింగం అంజయ్య సాయి కిరణ్ రవి తదుర్లు పాల్గొన్నారు.

## గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు..

**-బీజేపీలో పెద్ద ఎత్తున చేరిన ఖానాపురం మండలం**
**-గొల్లగూడెం తండా కాంగ్రెస్ నాయకులు**



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 19(తరంగాలు):**
ఖానాపురం బీజేపీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఖానాపురం మండలం గొల్లగూడెం తండా నుండి లవన్ నాయక్ ఆధ్వర్యంలో పూల్ సింగ్, బన్నీ, అజిత్, లోకేష్, గణేష్, కుమార్, సురేష్,సతీష్,మోహన్,వంశీ మరియు సుభాష్, అలాగే విరితో పాటు ఇంకా 25 మంది జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి పార్టీలో చేరిన యువతకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి,రాష్ట్రం జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు చూసి ఆకర్షితులై యువత భారతీయ జనతా పార్టీ వైపు రావడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు భారతీయ జనతా పార్టీలో ప్రాధాన్యత కల్పించి వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా, జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా,పోటీ చేసే అవకాశం కల్పించి మెజార్టీ స్థానాలను గెలిచి రాష్ట్ర ప్రభుత్వ అసమర్థమైన పాలనపై, ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రభుత్వ పనితీరుపై, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుపై ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నింస్తామని తెలియచేశారు.ఈ చేరికల కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, తవుటు రమేష్, ఖానాపురం మండల నాయకులు రాధారపు అశోక్, సహదేవ్, మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువ మోర్చా మండల చెన్నారావుపేట మండల అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, మరియు పార్టీ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సీఎం పర్యటన సందర్భంగా అక్రమ అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య

**-మంద సంపత్**




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 19 (తరంగాలు)** హనుమకొండ జిల్లా కు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆయా ప్రజా సంఘాల పార్టీ నాయకులని అర్ధరాత్రి ఒంటిగంట నుండే అరెస్టు చేయడం దుర్మార్గం ముఖ్యంగా గత ప్రభుత్వం సొంతింటి కళ సహకారం పేరుతో డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్ల నిర్మాణం బాలసముద్రంలోని 10 66 సర్వే నంబర్ లో గత 40 సంవత్సరాలుగా జీవిస్తున్న జితేందర్ సింగ్ నగర్,అంబేద్కర్ నగర్,న్యూ శాయంపేట దళిత భూములలో నివసిస్తున్న గుడిసె వాసులని స్థలాన్ని ఖాళీ చేయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం అనేది ఇప్పటికీ 10 సంవత్సరాలు కావస్తున్న వారికి ఇప్పటికీ పంపిణీ చేయలేదు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం, ఆర్పిఐ బి,ఆర్,ఎస్ పార్టీల నాయకులు తో పాటు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మిగతా సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్షలు,అనేక రకాల నిరసన పోరాటాలు చేసిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటివరకు ఆరు గ్యారెంటీ ల పేరుతో కాలయాపన చేస్తూ ఇందిరమ్మ కమిటీల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అంటూ ఇప్పటికీ లబ్ధిదారుల ఎంపిక నిర్మాణం చేపట్టిన డబుల్ ప్రారంభం చేయకపోవడం వలన ప్రతిపక్షాల నాయకుల ఆందోళన పోరాటాలను నిర్వహిస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం సీఎం పర్యటన సందర్భంగా చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని కోరుతూ వెంటనే బాలసముద్రంలోని డబుల్ బెడ్ రూమ్ న్యూ శాయంపేట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి అని చెప్పేసి వారు డిమాండ్ చేశారు.ఈ యొక్క అరెస్టు చేసిన వారిలో బి,ఆర్,ఎస్, యూత్ జిల్లా కార్యదర్శి సౌరం రఘు,ఆర్ పి ఐ నాయకులు ఎర్ర చంద్రమౌళి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ గ్రీన్ ల్యాండ్ నాయకులు రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వనం నర్సయ్య మృతిచెందినందున కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి ఆర్థిక సహాయం

**-అందచేసిన బిజెపి నాయకులు**



**ఆలేరు ఆర్సీ నవంబరు 19(తరంగాలు):** భారతీయ జనతా పార్టీ సభ్యులు వనం బాలయ్య, కృష్ణ, వాళ్ల నాన్న వనం నర్సయ్య అంత్యక్రియలలో భాగంగా బారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అంత్యక్రియల నిమిత్తం ఆత్మకూరు(ఎం)మండల మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత జిల్లా నాయకులు, తడిసిన మల్లారెడ్డి 5000/- రూపాయలు, రహీంఖాన్ పేట గ్రామ శాఖ తరపున 5000/- రూపాయలు, మొత్తం:10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రహీంఖాన్ పేట గ్రామ శాఖ అద్యక్షులు బూడిద నరేందర్, సీనియర్ నాయకులు బండి ఉప్పలయ్య, కొత్త భాస్కర్ రెడ్డి, తాళ్లపెల్లి చంద్రమౌళి, గజం రాములు, గోరెంకల మల్లయ్య, తాళ్లపెల్లి సాయి, కల్వల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల గిరిజన నాయకులు. బోడ మురళి నాయక్. మూడు రమేష్ లను. ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు



**తరంగాలు న్యూస్ చెన్నారావుపేట** ఈ రోజు అర్ధరాత్రి పోలీసులు ఇంటి ముందట ప్రత్యక్షమై ఈరోజు ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో ప్రకటన సందర్భంగా అరెస్టు చేశారు.అరెస్టులు కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనలు అరెస్ట్ అయిన గిరిజనులను బేషరతుగా విడుదల చేయాలి. ఫార్మా కంపెనీలతో కుమ్మక్కై కోట్ల రూపాయలు దండుకోవడం కోసం అమాయక లంబాడి గిరిజనుల భూములను గుంజుకోవడం రాజ్యాంగ వ్యతిరేకం . తక్షణమే ఆలోచన విధానాన్ని వెనక్కి తీసుకోవాలి.అందుకే రేవంత్ రెడ్డి పర్యటనలను అడ్డుకోవడానికి లంబాడి హక్కుల పోరాట సమితి ప్రకటించింది..

# యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన

**-పోలీస్ కమిషనర్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.యాంటీ ర్యాగింగ్ చట్టంపై ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు డిస్ట్రిక్ట్ లిగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి చంద్రశేఖర్ తో కలసి మంగళవారం అవగాహన కల్పించారు.మెడికల్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఈ సెమినార్ కార్యక్రమానికి హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు.ఎవరైనా ర్యాగింగ్ లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు.చట్టాన్ని తెలుసుకొని మసులు కోవడం మూలంగా భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా ఉండవచ్చున్నారు.విద్యార్థులు విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యనుఅభ్యసించాలని, అత్యుత్సాహానికిపోయి జైలుపాలై జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు.చట్ట ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమని అన్నారు.సీనియర్స్,జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి తరంగాలు/** దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ.లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ధీటుగా భారతదేశాన్ని నిలబెట్టడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, జిల్లా గణేష్, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బోయాకిషన్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, బి.వెంకటేష్, నరసింగరావు, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, సంగమేష్, అగ్రవాసు, మహేష్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, రవీందర్, ఎం.శ్రీనివాస్, శ్రీదేవి, ఇంతియాజ్, నాగార్జున, ప్రసాద్, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి.

**-విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.**
**-పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్**




**సూర్యాపేట నవంబర్ 19,తరంగాలు** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం. (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యల మీద దృష్టి పెట్టకపోవడం, విద్యాశాఖ కు ప్రత్యేక మంత్రిని కేటాయించడం లేదని తద్వారా గత కొద్ది సంవత్సరాల నుంచి విద్యా రంగంలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని పేర్కొన్నాడు. ఐదు సంవత్సరాల నుంచి పేద విద్యార్థులకు న్యాయబద్ధంగా రావలసిన ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. దీనితో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. రియంబర్స్మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను బలవంతంగా ఫీజులు కట్టెల ఒత్తిడి చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాయన్నారు. రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ మీద ఆధారపడి నడుస్తున్న చిన్న తరహా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మూతకు గురవుతున్నాయన్నారు. కొన్ని బడా డిగ్రీ కళాశాలలు నాన్ దోస్తు కాలేజీలుగా అవతరించి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యా విధానం అంతా కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి పోయిందని దీంతో డిగ్రీ విద్య కూడా కార్పొరేట్ల వశమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇదే జరిగితే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. ఒకపక్క ఏడాది పాలనకు ముందే ఉత్సవాలకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మాత్రం మొండి చేయి చూపిస్తుందన్నారు. వెంటనే రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ గురుకుల హాస్టల్ లో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యారన్నాడు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచామని అంటున్న అవి కూడా సరిపోవని వాటిని డబుల్ చేయాల్సిన అవసరం ఉందని అన్నాడు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు, యూనివర్సిటీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని కట్టడి చేయాలన్నారు. నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులను, మెట్రోపాస్ లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులు చదువులతో పాటు సామాజిక స్పృహను కలిగి ఉండి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పి.డి.ఎస్.యు నాయకులు కె. శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మహేష్,పవన్, జీవన్ గణేష్, నవీన్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**నారాయణఖేడ్,తరంగాలు/** నాగల్ గిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సేవోద్గం ఫౌండేషన్ సభ్యులు జయశ్రీ,,కార్తీక్ ల సహకారంతో మంగళవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు జయశ్రీ,,కార్తీక్ లకు విద్యార్థులు మరియు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు

# కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన




## –కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**ఆలేరు ఆర్సీ నవంబరు 19 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేషన్ ఆఫీసర్లు నిర్వహిస్తున్న సర్వేను ఇంటింటా తిరుగుతూ స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మున్సిపల్ కమిషనర్ రామాంజులురెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి తొమ్మిది నెలలలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఉచిత బస్సు సౌకర్యం 500 రూ.లకే ఉచిత గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలు పెంచి పేద ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తూ గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసిన అప్పటి కూడా రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ మరోపక్క పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా సమగ్ర కుటుంబ కుల గణన నిర్వహిస్తున్న మాటను దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటా కుటుంబ సర్వేను నిర్వహించడం అభినందనీయమని ఈ కుటుంబ సర్వే నిర్వహించడం వల్ల ప్రజల యొక్క కుటుంబం యొక్క ఆర్థిక మరియు సామాజిక అనేక అంశాలు ప్రభుత్వం తెలుసుకోవడం కోసం మరియు ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు లబ్ధి పొందుతున్నారో ఇంకా లబ్ధి పొందని వారు ఎంతమంది ఉన్నారు అనేక విధాలుగా ఈసర్వే ఉపయోగకరంగా ఉంటదని ముఖ్యంగా పేద ప్రజలు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయపరంగా, ఎదుగుదలకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలు కూడా ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా ఈసర్వేలో సంపన్న వర్గాల ప్రజలు పాల్గొని సర్వే చేయించుకోవాలని అన్నారు. వివిధ గ్రామాలలో ఉద్యోగరీత్యా ఉన్న వాళ్లు కూడా మీ సొంత గ్రామాలకు విచ్చేసి ఇట్టి సర్వే కార్యక్రమం చేయించుకోవాలని ప్రజలను కోరడం జరిగింది. 23వ వార్డులో ఇద్దరు ఎన్యుమరేషన్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించడం జరిగింది. ఇప్పటికీ వరకు 78% సర్వేను పూర్తి చేయడం జరిగింది. ఈ సర్వేకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్నరేషన్ ఆఫీసర్లు పుష్పలత మంజుల సూపర్వైజర్ మరియు మున్సిపల్ మేనేజర్ ప్రశాంతి వార్డు కాంగ్రెస్ నాయకులు బండారు రవివర్ధన్, గోపే బాబు, మాటూరి ఆంజనేయులు, బర్రె వెంకటయ్య, కోళ్ల లక్ష్మీనారాయణ, కృష్ణవేణి,లక్ష్మీ, పద్మ, అంజలి, సుధా, భవాని, నవనీత, మంజుల, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనఖి చేసిన అడిషనల్ కలెక్టర్

## –జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకెపి సెంటర్ పిఎసిఎస్సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎడిషన్ కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ దాన్యం కొలుగోలును త్వరితగతిన కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఐకెపి సెంటర్లలో పిఎసిఎస్సి సెంటర్ల ఇన్చార్జిలను ఆదేశించారు. అనంతరం వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో గల ధనలక్ష్మి రైస్ మిల్ ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోలును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ అధికారులు ధాన్యం కొనుగోలు ఇన్చార్జీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిర గాంధీ 107 జయంతి వేడుకలు



**ఆందోల్,నవంబర్19(తరంగాలు ):** సంగారెడ్డి జిల్లా జోగిపేట్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంద్ర గాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,17వ వార్డ్ కౌన్సిలర్ చిట్టిబాబు, 1వ వార్డు కౌన్సిలర్ డాగ్ కోరి శివశంకర్, కౌన్సిలర్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ పట్లుల ప్రవీణ్, డాకురి వెంకన్న, పిట్ల లక్ష్మణ్, గుర్రపు కృష్ణ,13వ వార్డ్ కౌన్సిలర్ రంగ సురేష్, కాంగ్రెస్ నాయకులు గోవర్ అలీ, అలీ, అబ్బాస్,మహమ్మద్ జి షాన్, మొహమ్మద్ నజీర్, కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వరి కోతల అనంతరం అవశేషాలు కాల్చివేత చేయవద్దు



**ఆలేరు ఆర్సీ నవంబరు 19(తరంగాలు) :** జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో మంగళవారం రోజు జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ వరి పత్తి పంటలు సందర్శించడం జరిగింది. అనంతరం వరి కోతల అనంతరం అవశేషాలు కాల్చకుండా ఎస్ఎస్పీ 50 కిలోల బస్తా ఎకరానికి వేసుకొని కలియదున్నడం మంచిదని వివరించడం జరిగింది.


# కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**ఆలేరు ఆర్సీ, నవంబరు 19 (తరంగాలు):** భారతదేశ మహిళా శక్తి ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మొట్టమొదటి ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మంగళవారం రోజున ఆలేరు పట్టణంలోని కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ఛలో లగచర్ల

## –గిరిజన బాధితులనుపరామర్శించనున్న గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా,గిరిజన విద్యార్థి సంఘం సభ్యులు



**ఆందోల్, నవంబర్ 19(తరంగాలు):** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని లగచర్ల,రోటి బండ తాండ,పులి చర్ల తాండ, గడ్డమిది తాండ, ఈదులకుంట తాండ, మైసమ్మ గడ్డ తాండల గిరిజన బాధితులను,మహిళలను రైతులకు అండగా వారి సమస్యలు తెలుసుకోవడానికి, వారిని పరామర్శించడానికి ఈనెల 20వ తేదీన గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా,గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో లగచర్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని తండాల్లోని గిరిజనులు, తాలూకా, మండలాల సంఘ కమిటీల వారు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పులుపునిచ్చారు. ఎస్టి లంబాడి రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, రాజకీయ లబ్ది కోసం లంబాడి రైతులను బలి చేస్తే ఊరుకునేది లేదని,రాజ్యాంగ బద్దంగా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంగం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్ ఎర్ర కుంట తండా మాజీ సర్పంచ్ శాంతి రగ్య నాయక్, రాజునాయక్,పూన్య నాయక్ రాంచందర్ నాయక్, శ్రీకాంత్,శివాజీ నాయక్, విజయ్ నాయక్, దినేష్, కిరణ్, అకేష్ లు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెలను సన్మానించిన మాల మహానాడు నేతలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలను తన నివాసంలో సీనియర్ జర్నలిస్టు బొల్లమల్ల నర్సింగరావు , మాలమహానాడు మల్కజిగిరి జిల్లా అధ్యక్షురాలు గౌరీశ్రీ లు కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెలను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు గౌరీశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాకారులను గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా యుద్ధనౌక, దివంగత గద్దర్ తెలంగాణకు చేసిన సేవ త్యాగాలకు గుర్తించి ఈ పదవి ఇవ్వడం గద్దర్ అన్న అభిమానులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలియజేశారు.

# పూరి గుడిసె దగ్ధం..



**పాలేరు ఆర్సీ, నవంబర్19 (తరంగాలు):** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం రాజుపేట గ్రామ పంచాయతీలోని రాజుపేట బజార్ లో అగ్ని ప్రమాదం జరిగి రెడ్డబోయిన కృష్ణయ్య పూరి గుడిసెకు మంటలు ఎగిసిపడ్డాయి. దింతో ఇంట్లో సామాగ్రి,ధాన్యం, డబ్బులు దగ్ధం అయ్యాయి. సమాచారం తెలుసుకున్న అగ్ని ప్రమాద సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంత్రులను అదుపు చేశారు.

# సుంకిశాల కేర్చిపల్లి కదిరేనిగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించాలి

## –సిపిఎం డిమాండ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామం నుండి కదిరేనిగూడెం వరకు మరియు కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటీ రోడ్డును నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం మూడవ జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ ఇంటింటి సిపిఎం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేర్చిపల్లి నుండి కదిరేనిగూడెం వరకు కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటీ రోడ్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్ల వెంట ప్రయాణం చేసే అనేకమంది ప్రజలు రైతులు వర్షం వచ్చినప్పుడు తీవ్రఇబ్బందులు పడుతున్నారని సిపిఎం ఆధ్వర్యంలో అనేకసార్లు బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఆందోళనలు నిర్వహించిన ప్రభుత్వాలు పట్టించుకోలేదని వెంటనే ఇప్పటికైనా ఈ రెండు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్లను మంజూరు చేయాలని అర్హత కలిగి పెన్షన్ రాని వృద్ధులందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని రైతు బీమా ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కలుకూరి ముత్యాలు,శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం, కందగట్ల సాయిరెడ్డి, కందడి శ్రీనివాసరెడ్డి,లోడే మల్లేశం,దయ్యాల సత్యరాములు, కల్యూరి రామచందర్, చిన్న సత్య రాములు, తదితరులు పాల్గొన్నారు.